# కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సానిటరీ ప్యాడ్ల పంపిణీ




**పాల్వంచ, జూన్ 19 (పోరు న్యూస్)** మండలంలోని జగన్నాధపురం ప్రభుత్వ జెడ్పి పాఠశాలలో చదువుతున్న బాలికలకు కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సానిటరీ ప్యాడ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కొల్లి ఫౌండేషన్ అధ్యక్షురాలు కల్పనా చౌదరి విద్యార్థినులకు సానిటరీ ప్యాడ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు గత సంవత్సరాల్లో నిర్వహించిన పరిశీలనల్లో ఆడపిల్లలు పాఠశాల మానివేయడానికి (స్కూల్ డ్రాప్అవుట్) కారణమయ్యే అంశాలలో రుతుక్రమ పరిశు భ్రత మరియు ఆరోగ్య సంబంధిత సమస్యలు కూడా ఒకటిగా గుర్తించామని తెలిపారు. విద్యార్థినుల విద్యతో పాటు వారి ఆరోగ్యం, భద్రత పట్ల కూడా కొల్లి ఫౌండేషన్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆడపిల్లల హాజరు శాతాన్ని పెంచడం, వారికి రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, విద్యను మధ్యలో నిలిపివేయకుండా ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అలాగే విద్యార్థినులందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై, మంచి విద్యను అభ్యసించి, ఉత్తమ ఫలితాలు సాధించి తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, కొల్లి ఫౌండేషన్ కోఆర్డినేటర్ రూప్లా నాయక్, విద్యార్థినులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



# తల్లాడ లో ఘనంగా ఏఐసిసి అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.



**తల్లాడ,జూన్ 19 (తెలంగాణ వాణి)** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అగ్ర నాయకులు లోక్ సభ ప్రతిపక్ష నేత భావి భారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు తల్లాడ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ . రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా రాజ్యాంగ స్ఫూర్తి కాపాడటం, సామాజిక న్యాయం సాధన కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారన్నారు. దేశంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, రాజ్యాంగ స్ఫూర్తి కాపాడటం, సామాజిక న్యాయం సాధన కోసం శ్రీ రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. దేశ యువత, రైతులు, కార్మికులు, మహిళలు, వెనుకబడిన వర్గాల సమస్యలను దేశవ్యాప్తంగా ప్రజల మధ్యకు తీసుకెళ్లి వారి గొంతుకగా నిలుస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ తరపున రాహుల్ గాంధీ కి మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. "జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్" " కాబోయే భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ" అని కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘుపతి రెడ్డి, ఖమ్మం జిల్లా కమిటీ డిసిసి జనరల్ సెక్రెటరీ గోవిందు శ్రీనివాస రావు , మాజీ జెడ్పిటిసి ముకరా ప్రసాద్, కంచపోగు వెంకటేశ్వర్లు, వెంకటగిరి సర్పంచ్ దీవెల వెంకటేశ్వరరావు, దిరిశాల నరసింహారావు, మారెళ్ల మల్లికార్జునరావు , తుమ్మలపల్లి రమేష్ ,, తాళ్ల జోసెఫ్, రాయల రాము,సామినేని రామ అప్పారావు, దుందేటి వీరారెడ్డి , షేక్ ఇమామ్ సాహెబ్ , వెంకట నారాయణ రెడ్డి పొట్టేటి జనార్ధన్ రెడ్డి తాళ్ల వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్, వేమిశెట్టి నాగన్న , కోసూరి కేవీ,, రావుల గోపి గౌడ్,కటికి కిరణ్, మల్లవరం సర్పంచ్, బొడ్డు వెంకటేశ్వర రావు ,భూక్యా అంజయ్య, ఎస్టీ సెల్ తల్లాడ, రత్తయ్య, జయరావు,నాగేశ్వరరావు గారు , అన్నేం కోటి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి కేటీఆర్ తో తాండ్ర భేటీ

## టిఎన్ఆర్ ట్రస్ట్ సేవలు కొనసాగించమన్న కేటీఆర్

**కొత్తగూడెం, జూన్ 19 (పోరు న్యూస్)** టిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరావు హైదరాబాద్‌లో మాజీ మంత్రి కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేశంలో ఐటీ రంగ అభివృద్ధి, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల విస్తరణపై సుదీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్ర యువతకు ఐటీ రంగంలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ అవసరమని తాండ్ర వెంకటేశ్వరావు అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువతకు సాంకేతిక నైపుణ్యాలు, డిజిటల్ శిక్షణ అందించి ఐటీ రంగంలో అవకాశాలు పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఐటీ రంగంలో దేశానికి ఆదర్శంగా నిలిచిందని, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టిఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రశంసిస్తూ, ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. పేద కుటుంబాలు, విద్యార్థులు, రైతుల సంక్షేమం కోసం ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. తాండ్ర వెంకటేశ్వరావు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా యువత ఉపాధి, విద్యా అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి ప్రజలకు అండగా నిలుస్తామని తెలిపారు.

# పశువుల దొంగలను రిమాండ్ తరలించిన ఎస్సై వెంకటకృష్ణ




**తల్లాడ, జూన్ 19 (తెలంగాణ వాణి)** మండల పరిధిలో వివిధ గ్రామాల్లో మేత కోసం వదిలిన గేదెలను గుర్తు తెలియని వ్యక్తులు ట్రాలీ ఆటోలలో ఎక్కించుకొని విక్రయిస్తూ లక్షల రూపాయలు అర్జిస్తున్నారు కథనాలు చూసాం. ఇటీవల అన్నారుగూడెం మల్లవరం గ్రామాలకు చెందిన పశువుల యజమానులు పశువులు కొన్ని రోజులుగా గేదెలు కనిపించకుండా పోవడంతో బాధితులు ఇటీవల కాలంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీస్ వారు తెలియపరుస్తూ పశువుల దొంగతనానికి పాల్పడుతున్న వ్యక్తులను పట్టుకుంటామని తెలియపరిచారు. ఎట్టకేలకు పశువులను అపహరించే వ్యక్తులను సీసీ కెమెరాలు ఫుటేజ్ ఆధారంగా వ్యక్తులను పట్టుకున్నారు. ఎస్ఐ వెంకటకృష్ణ తెలియపరుస్తూ మల్లారం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు. 1. కటికి శ్రీకాంత్ తండ్రి మాధవరావు, 2. చౌడ పవన్ తండ్రి కృష్ణయ్య, 3. దడిపల్లి కాలేశ్వరావు తండ్రి కృష్ణయ్య, అరెస్టు చేసి విచారించగా నేరం అంగీకరించారు. ఈ ముగ్గురు వ్యక్తులు వ్యసనాలకు అలవాటు పడి మేత కోసం వదిలిన గేదెలను దొంగలించి ట్రాలీలో ఎక్కించుకొని అమ్ముతున్నారని ఈ ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. ఈ ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించేనైనది. తదుపరి విచారణ కొనసాగుతుంది. అని ఎస్ఐ వెంకటకృష్ణ తెలియపరిచారు. వ్యసనాలకు అలవాటు పడి అసంఘటన కార్యక్రమాలు చేపడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.